మనం

నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం | 31 | మార్చి | 2023 | పేజీలు :5

13 సంవత్సరాల పిల్లలకు సువర్ణావకాశం



సూర్యాపేట టౌన్ మార్చి 30(మనం న్యూస్) : తెలుగు రాష్ట్రాలలోని 03 నుండి 13 సంవత్సరాల పిల్లలకు సువర్ణావకాశాన్ని జీ తెలుగు డ్రామా జూనియర్స్ సీజన్ 6 ఆడిషన్స్ కార్యక్రమాన్ని ఏప్రిల్ 01 ఖమ్మంలో నిర్వహిస్తున్నట్లు గురువారం ఒక ప్రకటనలో యాజమాన్యం తెలిపింది. ఈ సందర్భంగా చిన్నారుల ప్రతిభను ప్రేక్షకుల ముందు ప్రసారం చేసి, వారిలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసే మంచి కార్యక్రమం డ్రామ జూనియర్స్ ఇప్పటివరకు 5 సీజన్లను పూర్తి చేసుకుని 6వ సీజన్‌లోకి అడుగుపెడుతున్న శుభ తరుణంలో తల్లిదండ్రులకు మంచి అవకాశాన్ని జీ తెలుగు కల్పిస్తుందని పేర్కొన్నారు. పిల్లలలోని ప్రతిభ ఆట, పాట, సంగీతం వంటివాటిలో ప్రతిభ కనబరిచి భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని కొరారు. ఆడిషన్స్‌ను ఏప్రిల్ 01 బడ్జెట్ హోటల్, గాంధీ చౌక్, రామచంద్ర నగర్‌కాలనీ, మోతీ నగర్, ఖమ్మం నందు ఉదయం 9 గంటల నుండి 03 గంటలకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు చరవాణి సంఖ్య 9154984009 ను సంప్రదించాలన్నారు. అనంతరం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో ముఖ్య పట్టణాలలో కూడా ఆడిషన్లు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

రాహుల్‌గాంధీపై అనర్హత వేటు అప్రజాస్వామికం

– బీసీలకు మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి – ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హుజూర్‌నగర్,మార్చి30(మనంన్యూస్):

రాహుల్‌గాంధీపై పార్లమెంట్ అనర్హత వేటు వేయడం అప్రజాస్వామికమని కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అన్యాయం జరుగుతుందని నల్గొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. పట్టణంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.... వేలకోట్లు బ్యాంక్‌లో రుణాలు తీసుకుని చెల్లించకుండా విదేశాల్లో విలాసవంతమైన జీవితాన్ని కొనసాగిస్తున్న నీరవ్‌మోడీ, లలీత్‌మోడీలను బీజేపీనాయకులు వెనుకబడిన వర్గాలకు చెందిన వారిగా చూపిస్తూ తప్పుడు కేసులో రాహుల్‌గాంధీకి శిక్ష విధించడం దుర్మార్గ చర్య అన్నారు. ఎస్సీ,ఎస్టీల మాదిరి బీసీలకు కూడా ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఎందుకు ఏర్పాటు చేయలేదని ప్రశ్నించారు. బీసీల క్రిమిలేయర్‌ను ఎత్తివేయాలని జనాభప్రాతిపదికిన బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఏరియా ఆసుపత్రిలో పరామర్శ... మఠంపల్లి మండలం యాతవాకిళ్ళ గ్రామానికి చెందిన బుడిగ సుజాత పురుగుల మందు త్రాగి ఆత్మహత్యయత్నం చేసుకుని స్థానిక ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గురువారం ఆమెను పరామర్శించి వివరాలు తెలుసుకున్నారు. యాతవాకిళ్ళ గ్రామంలో 30గజాల స్థలంలో ఉన్నవారిని ఖాళీ చేయాలని గురువారం 30మందికి పైగా పోలీసులు అక్కడికి చేరుకుని సుజాతకు చెందిన ఇంటి గోడ కూల్చివేయగా ఆమె పురుగుల మందు త్రాగి ఆత్మహత్యయత్నం చేసింది. ఈ విషయమై ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆర్డివో వెంకారెడ్డికి ఫోన్‌చేసి 30గజాల స్థలం కోసం 30మంది పోలీసులను పంపిన మీరు మఠంపల్లి మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై 40ఏకరాల ప్రభుత్వ భూమి కబ్జాకు గురైన నేటికిని ఎందుకు స్వాదీనం చేసుకోలేదన్నారు. పోలీసులు, రెవిన్యూ అధికారులు ప్రజలకు అండగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లిఖార్జున్‌రావు, భూక్య మంజునాయక్, వంటిపులి శ్రీనివాస్, మఠంపల్లి మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా సీతారాముల కళ్యాణ వేడుకలు

సూర్యాపేట టౌన్ మార్చి 30 (మనం న్యూస్): శ్రీరామ నవమి పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా సీతారాముల కళ్యాణ వేడుకలను భక్తులు గురువారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజార్ శ్రీ వేదాంత భజన మందిరంలో శ్రీ రామ కళ్యాణ మహోత్సవానికి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సునీత దంపతులు స్వామివార్లకు పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించి వివాహవేడుకలో పాల్గొన్నారు. పండితులు స్వామివారిని అలంకరించి అంగరంగ వైభవంగా కళ్యాణ మండపానికి సీతారామ లక్ష్మణ సహిత విగ్రహాలను తీసుకొచ్చి పెళ్లి వేద మంత్రాల తంతును ప్రారంభించారు. స్వామికళ్యాన్ని తిలకించేందుకు భక్తులు వేలాదిగా తరలివచ్చారు. అనంతరం వేదాంత దేవాలయాన్ని మంత్రి దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, గ్రంథాలయాల చైర్మన్ నిమ్మల శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు మొరిశెట్టి శ్రీను, ఉప్పల ఆనంద్, మాజీ వ్యవసాయమార్కెట్ చైర్ పర్సన్ ఉప్పల లలిత, తదితరులు పాల్గొన్నారు.

భాషానాయక్ తండాలో స్వామివారి కళ్యాణ వేడుకలు

పట్టణంలోని 13వ వార్డులో డిసిఎంఎస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా చైర్మన్ వట్టె జానయ్య రేణుక యాదవ్ దంపతులు కలిసి తండాలో గురువారం ఏర్పాటు చేసిన కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజ లు నిర్వహించారు. ఆయన వెంట నాయకులు షేక్ రఫీ, బానోత్ జాను, ఉప్పునుతల కోటేష్, కేషవ్, తదితరులు పాల్గొన్నారు. దీంతోపాటు పట్టణంలోని అలంకార్ థియోటర్, జిల్లా కేంద్రంలోని ప్రధాన కూడళ్లలో స్వామి వారి కళ్యాణాన్ని భక్తులు కన్నుల పండుగగా నిర్వహించారు.

కళ్యాణంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సంకినేని

శ్రీరామ నవమి పండుగను పురస్కరించుకుని పట్టణంలోని 16వ వార్డులో శ్రీ విజయ ఆంజ నేయ స్వామి దేవాలయంలో స్థానిక కౌన్సిలర్ సలిగంటి సరిత వీరేందర్‌ల ఆధ్వర్యంలో భద్రద్రి సీతారామ కళ్యాణ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరావు దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. నియోజకవర్గ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని భగవంతున్ని కోరుతున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ..

2 లో

ఆటోల చోరీ కేసులో ఇద్దరి నిందితుల అరెస్టు: డీఎస్పీ

సూర్యాపేట టౌన్ మార్చి 30 (మనం న్యూస్): పట్టణ సిఐ రాజశేఖర్ ఆధ్వర్యంలో రోజువారి వాహనాలను తనిఖీ నిర్వహిస్తుండగా ఖమ్మం నుండి బయలుదేరి సూర్యాపేట మీదుగా హైదారాబాద్‌కు వెళుతున్న అనుమానస్పదంగా వెళుతున్న ఆటోను గురువారం పోలీసులు పట్టుకుని విచారించగా నిందితులు పట్టుబడ్డారు. ఈ సందర్భంగా పట్టణ పోలీస్ స్టేషన్‌లో డీఎస్పీ నాగభూషణం విలేకరుల సమావేశం నిర్వహించి కేసు వివరాలను వెల్లడిస్తు.... హైదారాబాద్‌లోని చార్‌మీనార్‌కు చెందిన మహ్మద్‌అలీ అనే అతను వృత్తిరిత్య కారు డ్రైవర్‌గా పని చేస్తున్న నేపథ్యంలో మధ్యానికి బానిసై,సులభరీతీలో డబ్బును సంపాధి ంచాలనే దురాశతో ఆటోల దొంగతనాన్ని ఎంచుకుని, 2022 నుండి పటాన్ చెరువులో రెండు ఆటోలను, సంగారెడ్డిలో రెండు ఆటోలను, మేడ్‌పల్లి ఒక ఆటోను దొంగతనం చేస్తు అరెస్టు అయి చర్లపల్లి సంగారెడ్డిలలో జైలు జీవితాన్ని అనుభవించాడు. జైలు నుండి విడుదల అయిన తర్వాత మళ్లి పాత పద్ధతిలోనే సులువు దొంగతాలను చేస్తున్న సమయంలో ఓఎల్ఎక్స్ ద్వారా ఖమ్మంలో ఆటో నడుపుతున్న ధరావత్ శివ పరిచయం అయ్యాడు. వీరు ఇరువురు దొంగతాలను కలిసి చేస్తు 2023 ఫిబ్రవరిలో మహ్మద్ అలీ మహబుబ్‌నగర్‌కు చెందిన ఒక ఆటోను దొంగతనం చేసి దానిని అమ్మమని శివకు చెప్పగా అట్టి ఆటోను కోటేష్ అనే అతనికి రూ. 50వేలకు అమ్మగా, వచ్చిన సొమ్ములో మహ్మద్ అలీ రూ. 35వేలు, శివ రూ. 25వేలు పంచుకున్నారు. అనంతరం అలీ నిజమూబాద్, వనపర్తి, వరంగల్ జిల్లాలలో 3 ఆటోలను దొంగతనం చేసి వాటిని అమ్మమని శివకు ఇవ్వగా అతడు అమ్మేందుకు ఖమ్మం నుండి సూర్యాపేటకు బయలు దేరుతుండగా పట్టణంలో పోలీసులు తనీఖీ చేస్తుండగా పట్టుబడ్డాడు. వారు దొంగతనం చేసిన ఆటోలను రికవర్‌చేసి, అనంతరం నిందుతులను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు డీఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సైలు యాకూబ్, సిబ్బంది కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

UNIFORM SERVICE DELIVERY
One State - One Service - One Experience
for all Citizens at all times
TELANGANA STATE POLICE
Duty Honour Compassion
STATE POLICE

గిరిజన సంఘం ఆధ్వర్యంలో మార్కెట్‌కమిటీ చైర్మన్ లక్ష్మమ్మకు సన్మానం

హుజూర్‌నగర్,మార్చి28 (మనంన్యూస్) :హుజూర్ నగర్ వ్యవసాయ మార్కెట్‌కమిటీ చైర్మన్‌గా నియమితులై దొంతగాని లక్ష్మమ్మను గురువారం గిరిజన సంఘాల ఆద్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గిరిజన హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు నగేష్ రాథోడ్ మాట్లాడుతూ..... మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ తల్లి దొంతగాని లక్ష్మమ్మ మార్కెట్‌కమిటీ చైర్మన్ పదవి బాద్యతలు చేపట్టడం హర్షనీయమని మార్కెట్ రంగాన్ని అభివృద్ధి చేస్తూ రైతులకు సేవలందించాలన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు బానోత్ వెంకటేశ్వర్లు, తులసిరాంనాయక్, డా. జలేంద్రుడు, నాగునాయక్, చందునాయక్, కైలాస్ నాయక్, నాగు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సీతారాముల కళ్యాణం



యాదగిరిగుట్ట, మార్చి 30 (మనం న్యూస్): ప్రసిద్ధ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో నరసింహుడికి నిత్య పూజలు శాస్త్రక్తంగా కొనసాగాయి. వేకువ జామున సుప్రభాతంతో నిత్యారాధనలు ఆరంభించిన ఆచార్యులు రాత్రివేళ మహా నివేదన సేన వేడుకలతో ఆలయ ద్వారా బంధనం చేశారు. గర్భాలయంలోని మూలమూర్తులను ప్రతిష్టా అలంకారమూర్తులను అర్చక స్వాములు వేదమంత్ర పఠనాలు మంగళ వాయిద్యాల నడుమ పంచామృతాలతో అభిషేకించారు. స్వామి అమ్మవారి సహస్రనామ పఠణాలతో తులసీదళార్చనలు నిర్వహించారు అష్టభుజ ప్రాకారమండకంలో విశ్వక్సేరుడికి తొలి పూజలతో సుదర్శన్ నరసింహ హోమం తీరు నిత్య కళ్యాణ పర్వాలు ఆగమశాస్త్రం రీత్యా కొనసాగాయి. సాయంత్రం స్వామివారి అమ్మవార్ల వెండి జోడి సేవ నిర్వహించారు. అనంతరం మాడవీధిల్లో స్వామివారి అమ్మవార్లను ఊరేగించారు. భక్తులు స్వయంభులను దర్శించుకుని మొక్కులను చెల్లించుకుని పునీతులయ్యారు.................... వైభవంగా సీతారామచంద్రస్వామి కళ్యాణం...... శ్రీ పర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి ఆలయం శివాలయంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి వసంతోత్సవ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం సీతారామచంద్రస్వామి కళ్యాణం ను వైభవంగా నిర్వహించారు. శివాలయంలో నిత్యారాధన అనంతరం సీతారామచంద్రస్వామి వసంత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సీతారామ హనుమంత్ మూలమంత్ర జపములు దశ శాంతి పంచసూక్త పారాయణములతో అభిషేకములు శ్రీ రామ పారాయణం అష్టోత్తర శతనామార్చనలు సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవ వేడుకలను ఆలయ సిద్ధాంతి ప్రధాన అర్చకులు ఆలయ అర్చకులు అత్యంత వైభవంగా నిర్వహించారు.. సాయంత్రం శివాలయంలో నిత్యారాధన అనంతరం సీతారామచంద్రస్వామి వసంత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రాత్రి శివాలయ యాగ మంటపంలో నిత్యారాధనలు నీరాజన మంత్రపుష్పములు తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త బి నరసింహమూర్తి కార్యనిర్వహణాధికారి ఎన్ గీత ఉపకారినిర్వాహణాధికారి సహాయకారునివాహణాధికారి ఉద్యోగులు భక్తులు స్థానికులు పాల్గొన్నారు.

తక్కళ్లపల్లి వైభవోపేతంగా శ్రీసీతరామచంద్ర స్వామి కళ్యాణోత్సవ వేడుకలు

.....జై శ్రీరాం అనే నామస్మరణతో మర్మోగిన ఆంజనేయస్వామి వారి దేవాలయం

చింతపల్లి మార్చి 30(మనం న్యూస్): చింతపల్లి మండలం తక్కళ్లపల్లి గ్రామంలోని శ్రీఆంజనేయ స్వామి వారి దేవాలయంలో గురువారం భక్తులు ఘనంగా శ్రీసీతరామచంద్ర స్వామి వారి కల్యాణోత్సవ వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా వేద బ్రాహ్మణుల వేద మంత్రాలచే ఆంజనేయ స్వామి వారికి అష్టోతర శతనామావళి పూజలు జరిపి, అత్యంత భక్తి శ్రద్ధలతో సీతరామచంద్రస్వామి వారు ఒక్కటయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముద్దం సత్తమ్మ మారయ్యగౌడ్, గ్రామవాస్తవ్యులు స్వర్గీయ విద్యాసాగర్ రావు ధర్మపత్ని సంయుక్త కుమారుడు రాంచందర్ రావు, కుమార్తె ప్రతిమ, ఉప సర్పంచ్ మేతరి శోభారాణీ యేసు, ఎంపీటీసీ సభ్యులు పొగాకు శ్రీశైలం, అర్చకులు బ్రహ్మశ్రీ వైద్యుల రవీందర్ నాథ్ శర్మ, ప్రవీణ్‌శర్మ, మాజీ సర్పంచ్ గుండ్లపల్లి అనిత నరసింహారెడ్డి, పోతగోని రామ స్వామిగౌడ్, రవీందర్‌గౌడ్, మాదగోని వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

పది సంవత్సరాలుగా శ్రీ సీతారాముల కళ్యాణంకు పట్టు వస్త్రాలు

యాదగిరిగుట్ట,మార్చి 10
(మనం న్యూస్):

హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా పట్టణంలో పలుచోట్ల శ్రీ సీతారామచంద్ర స్వామి కల్యాణోత్సవం హిందూ దేవాలయ పరిరక్షణ సమితి అధ్యక్షులు శ్రీ కట్టగుముల రవీందర్ రెడ్డి వారి ఆధ్వర్యంలో స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగింది. గత పది సంవత్సరాల నుండి శ్రీ సీతారామ చంద్ర స్వామి కళ్యాణోత్సవం లో పట్టు వస్త్రాల సమర్పణ కార్యక్రమం జరుగుతున్నది ఈ సంవత్సరం కూడా శ్రీరామనవమి సందర్భంగా శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వారు నిర్వహించే శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణోత్సవంలో స్వామివారికి అమ్మవారికి పట్టు వస్త్రాల సమర్పించడం జరిగింది. అలాగే యాదగిరిగుట్ట పలు ప్రాంతాల్లో, యాదగిరిగుట్ట గుండ్లపల్లి ,పాత గుండ్లపల్లి గణేష్ నగర్, అంగడి బజార్ హనుమాన్ నగర్ ,యాదగిరి పల్లి, మైలార్ గూడెం, మరియు సైదాపురం లలో జరిగే సీతారాముల కళ్యాణం లో స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలను అందించడం జరిగింది.ఈ సందర్భంగా హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి అధ్యక్షులు మాట్లాడుతూ శ్రీ సీతారాములను ఈ తరం యువత ఆదర్శంగా తీసుకొని మంచి కొడుకుగా మంచి భర్తగా మంచి మనిషిగా మానవుడే మాదవుడిగా ఎదిగే ఒక మార్గాన్ని శ్రీరాముని అవతారం సూచిస్తుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో కరుణాకర్ రాహుల్ రెడ్డి వెంకట్ శ్రీరామ్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా సీతారాముల కళ్యాణ వేడుకలు

(మొదటీ పేజీ తరువాయి)

కౌన్సిలర్ పల్స మహలక్ష్మీ, నాయకులు ఎండి అబిద్, మల్సూర్, సైదులు, ఆరూరి శివ, క్రాంతిరెడ్డి, రాజు, సంతోష్ తదితరులు పాల్గోన్నారు.

ఆలయానికి రూ. 50వేలు విరాళం అందజేసిన మీలా మహదేవ్

పట్టణంలోని శాంతినగర్‌లోని శ్రీ అభయాంజ నేయ స్వామి, శ్రీ కోదండ రామ స్వామి ఆలయానికి గురువారం సీతారాముల వివాహ మహోత్సవంలో సుధాకర్ పివిసి ఎండి మీలా మహదేవ్ పాల్గోని దేవాలయ అభివృద్ధికి రూ. 50వేల నగదును అందజేశారు. అనంతరం దేవాలయంలో వివాహమహోత్సవాన్ని అంగరంగవైభవంగా నిర్వహి ంచి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి ఉపేందర్, వెంకన్న, భక్తులు ఎస్ఎస్ ఆర్ ప్రసాద్, బైరు నాగరాజు, మేడి నాగరాజు, పుష్పలత, చారి తదితరులు పాల్గోన్నారు.

44వ వార్డులో ఘనంగా శ్రీ రామ నవమి వేడుకలు

పట్టణంలోని 44వ వార్డులో ఆ వార్డు కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా శ్రీరామ నవమి వేడుకలకు ముఖ్య అతిథిగా మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి పాల్గోని స్వామివారి కళ్యాణ ఘట్టాన్ని తిలకించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బ్రాహ్మణ సేవా సమాజం అధ్యక్షుడు చకిలం రాజేశ్వర్రావు శ్రీరాం నగర్‌లోని బ్రాహ్మణ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గోన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్‌లు ఆదుర్తి రమేష్‌చంద్ర, రామయ్య, భక్తులు పాండురంగారావు, పూర్ణ చందర్, దుర్గప్రసాద్, అంజద్, తదితరులు పాల్గోన్నారు.

అసంగటితరంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

– ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్

హుజూర్‌నగర్, మార్చి30,మనంన్యూస్: అసంగటితరంగ కార్మికులందరికి ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్ అన్నారు. గురువారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఏఐటీయూసీ అనుబంధ హమాలీ కార్మికుల యూనియన్ సమావేశం జెట్టి ప్రసాద్ అధ్యక్షుతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ..... ప్రతికార్మికుడు సభ్యత్వం తీసుకోవడం ద్వారా ప్రమాధభీమా సౌకర్యం, ఆడపిల్లల చదువులకు, పెళ్ళిలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులందరికి ఇంటి స్థలం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో హమాలీ కార్మిక సంఘం నాయకులు జానయ్య, లక్ష్మీనారాయణ, సుబ్బారావు, శివ, యాదగిరి పాల్గొన్నారు.

పింగలన్న సేవాదళ్ ఆధ్వర్యంలో జర్సీల అందజేత

బీబీనగర్: మార్చి30, (మనం న్యూస్) : యదాద్రి భువనగిరి జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ స్థాయి సంఘం చైర్మన్, బీబీనగర్ జడ్పీటిసీ గోలి ప్రణీత పింగల్ రెడ్డి జన్మదిన వేడుకలు పింగల్ అన్న సేవాదల్ ఆద్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పింగల్ అన్న సేవాదల్ గౌరవ అద్యక్షుడు కాసుల రఘునందన్ గౌడ్ , అద్యక్షుడు ఎండీ .మోయిన్ చేతుల మీదుగా జైనపల్లి గ్రామంలోని క్రికెట్ క్రీడాకారులకు జెర్సీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పింగల్ అన్న సేవాదల్ ఉపాధ్యక్షులు తుమ్మల నరసింహ రెడ్డి , ఎలుగల నరేందర్ ,ఓవల్దస్ మహెష్ ,వెముల శ్రీకాంత్ , కాసుల అజయ్ కుమార్ , ఉపసర్పంచి రమేశ్ , నక్కీర్తి కుమార్ , హరిబాబు శ్రీకాంత్ ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

భువనగిరి, మార్చి 30 (మనం న్యూస్): శ్రీరామనవమి పర్వదినమున పురస్కరించుకొని గురువారం భువనగిరి పట్టణంలోని పచ్చల కట్ట సోమేశ్వర స్వామి ఆలయంలో శ్రీ సీతారాముల వారి కళ్యాణం అంగరంగ వైభవంగా ఆలయ ప్రధాన పూజారి కప్పగంతుల నాగరాజు శర్మ, ఆలయ కమిటీ చైర్మన్ కాలేరు లక్ష్మణరావు, దాత గంగిశెట్టి రంగనాయకమ్మ, సతీష్ చేతుల మీదుగా అంగరంగవైభవంగా నిర్వహించ బడినది. ఈ కార్యక్రమంలో పూజారులు కప్పగంతుల ప్రవీణ్ శర్మ, పుట్టపాక భీష్మ, ఆలయ మాజీ చైర్మన్ దేవరకొండ నరసింహ చారి, రవీందర్ గౌడ్, కొల్లూరి రాజు, ఎదగని సంతోష్, దర్గాయి దేవేందర్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కన్నుల పండువగా సీతారాముల కల్యాణం



హుజూర్‌నగర్/గరిడేపల్లి, మనంన్యూస్ః అంతా రామమయం ..... ఈ జగమంతా రామమయం అంటూ శ్రీరామనవమి పండుగ సందర్భంగా హుజూర్‌నగర్ పట్టణం, మండల పరిధిలోని అన్ని గ్రామాలలో సీతారాముల కళ్యాణమహోత్సవాలు గురువారం అత్యంత వైభవంగా జరిగాయి. పట్టణంలోని శ్రీవేణుగోపాల సీతారామచంద్రస్వామి దేవాలయం, ఆభ యాంజనేయస్వామి దేవాలయం, గోవిందాపురంలోని ఆంజనేయస్వామి దేవాలయాలతో పాటు పలు కుల సంఘాల, యువజన సంఘాల ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉత్సవమూర్తులను పట్టువస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించి డప్పుల నత్యాలతో ఉత్సవమూర్తులను ఊరేగించి అశేష భక్తజనం మధ్య శ్రీరామనవమి వేడుకలను నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాల వినియోగం, పానకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రామాలయ ఈవో గుజ్జుల కొండారెడ్డి, ముడుంబై రామకృష్ణమాచార్యులు, జగన్థాచార్యులు, శ్రీనివాసచార్యులు, కౌన్సిలర్ గుండా ఫణికుమారి దంపతులు, నారపరాజు శ్రీనివాస్‌రావు దంపతులు, అర్చకులు నరగిరినాథుని రాఘవచార్యులు,నర్సింహచార్యులు, భాస్కరచార్యులు, మురళిచార్యులు, నాయకులు, ప్రముఖులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌రూరల్‌లో... మండల పరిధిలోని గోపాలపురం, వేపలసింగారం, బూరుగడ్డమాచవరం, అనుమలగూడెం, లక్కవరం, శ్రీనివాసపురం, అమరవరం, అంజలీపురం, లింగగిరి గ్రామాలలో శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గోపాలపురం ఆభయాంజనేయస్వామి దేవాలయంలో తెల్లవారుజాము నుంచే భక్తులు స్వామివారిని దర్శించుకుని కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి దంపతులు కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సాతులూరి వెంకటేశ్వర్లు, సర్పంచ్ శాసనాల నాగసైదయ్య, అర్చకులు అలహరి నర్సింమాచార్యులు, ఆలయ ధర్మకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

గరిడేపల్లిలో... శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం గురువారం వాడవాడల ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని తాళ్ళమల్కపురం ఆంజనేయస్వామి దేవాలయంలో నిర్వహించిన శ్రీ రామనవమి వేడుకల్లో సర్పంచ్ కుక్కడపు జ్యోతిగుర్వయ్య ,సైదులు, భిక్షం, కాశయ్య, ఆంజయ్య, వెంకటనర్సయ్య, మట్టయ్య, మల్లేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి బీఆర్ఎస్ నాయకుల దాతృత్వం

బీబీనగర్, మార్చి30, (మనం న్యూస్) : మండలంలోని రాఘవపురం గ్రామానికి చెందిన అంబటి భారతమ్మ ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతిచెందింది. దీంతో స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు మృతురాలి కుటుంబ సభ్యులను తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఎంపీటీసీ గుంటుమీది అండాలు అశోక్ రూ. 2వేలు, పార్టీ మండల నాయకుడు దొంతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి 50 కేజీల బియ్యం, 5 లీటర్ల వంట నూనె, బీఆర్ఎస్వీ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కినగేష్ రూ. 2వేలు, అంబటి రాము 50 కేజీల బియ్యం బస్తా చొప్పున అందజేశారు. ఈ కార్యక్రమంలో మృతుడి కుమారుడు కృష్ణ, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బుయ్య కిషోర్ గౌడ్, సుర్వి బసవరాజ్ గౌడ్, గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు జక్కి వెంకటేష్, శివగోని రంగయ్య, అంబటి పరమేష్, గొల్ల కొండ విష్ణు, చింతల స్వామి, జక్కి నరసింహ, గోల్కొండ జంగయ్య, బండారు కుమార్, కాపర్తి శ్రీశైలం, బండారు గద్దం కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ సీతారామ కళ్యాణోత్సవం

గుండాల, మార్చి 30(మనం న్యూస్) : శ్రీరామనవమి పర్వదినం పురస్కరించుకొని మండలంలోని వివిధ గ్రామాలతో పాటు మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో గురువారం రోజున శ్రీ సీతారామ కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా పూజారు నిర్వహించారు కల్యాణోత్సవానికి ప్రజలు భారీ సంఖ్యలో హాజరై సీతారామ కళ్యాణాన్ని తిలకించి మొక్కలు తీర్చుకున్నారు అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పూజారి శ్రీనివాస్ శర్మ అనిల్ వేణు స్థానిక సర్పంచ్ చిందం వరలక్ష్మి ప్రకాష్ ఎంపీటీసీ కుంచాల సుశీల అంజిరెడ్డి శ్రీరామ భక్త భజన కమిటీ సభ్యులు బుచ్చి రాములు గణేష్ నాసు సుబ్రహ్మణ్యం నాగరాజు మహేష్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

దేవాలయ నిర్మాణానికి విరాళం



పెన్ పహడ్ మార్చి 30 మనం న్యూస్ః మండల పరిధిలోని దూపాడ్‌లో నిర్మిస్తున్న శ్రీ సీతారామ చంద్ర స్వామి శివాలయం దుర్గ మహేశ్వర దేవాలయాల నిర్మాణంలో భాగంగా గురువారం దొంగరి బిక్షమయ్య ఆలయ అభివృద్ధికి రూ. 101016లను, దేవాలయ నిర్మాణ కర్త సర్పంచ్ బిట్టు నాగేశ్వర్రావుకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఆలయ నిర్మాణం కొరకు దాతలు సహకరించడం అభినందనీయమని, ఆలయ అభివృద్ధి నిర్మాణానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దొంగరి నాగయ్య, రామయ్య, కేషవులు, నాగేశ్వర్రావు, వీరభద్రం, తదితరులు పాల్గోన్నారు.

విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ప్రసాద వితరణ

భువనగిరి, మార్చి 30(మనం న్యూస్): విశ్వ హిందూ పరిషత్ భువనగిరి పట్టణ శాఖ అద్వర్యం లో శ్రీ రామ నవమి సందర్భంగా స్థానిక బస్టాండ్ లో ప్రయాణికులకు తెలంగాణ ప్రాంత ఉపాధ్యక్షులు డాక్టర్ రామ్ సింగ్ ప్రసాద పంపిణీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రాంత సహ కార్యదర్శి తోట భాను ప్రసాద్, జిల్లా అధ్యక్షులు పొత్నక్ రాఘవేందర్, జిల్లా కోశాధికారి చామ రవీందర్, సాల్వరు వేణు , అన్ను కిషోర్, పూస శ్రీను , వినయ్ తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండుగ శ్రీ సీతారామచంద్రస్వామి కల్యాణం

బీబీనగర్, మార్చి30, (మనం న్యూస్) : మండలంలోని మహాదేవపూర్ గ్రామంలో గల అక్కన్న మాదన్న దేవాలయంలో శ్రీరామ నవమి సందర్భంగా నిర్వహించిన శ్రీ సీతారామచంద్రస్వామి కల్యాణోత్సవ వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. ఈ సందర్భంగా పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే విధంగా వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారి కల్యాణాన్ని తిలకించారు. అనంతరం భక్తులుకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, సర్పంచ్ దేవరకొండ వేణుగోపాల్, దేవస్థాన కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు చెవుల సత్తిరెడ్డి, ఆకుల కృష్ణ, ఆకుల బాలకృష్ణ, కందాడి వెంకటరామిరెడ్డి, కౌడాపు శివ రెడ్డి, మూలస్వామి, ఎలిమినేటి స్వామి రెడ్డి, మునిగాల కృష్ణ, గాండ్ల అశోక్ యువకులు ఆకుల సాయికుమార్, బీఆర్ఎస్వీ మండల నాయకులు పచ్చిమట్ల వంశీ గౌడ్, మునిగాల మధు, ఆకుల అభిలాష్, మునిగాల మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాములోరి కల్యాణం



చింతపల్లి మార్చి 30 (మనం న్యూస్): చింతపల్లి మండలం వెంకటేశ్వరనగం (మాల్)లోని శ్రీరామలింగేశ్వర స్వామిదేవాలయం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గురువారం అత్యంత వైభవంగా శ్రీరాములోరి కల్యాణోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ మల్లోజు జగన్‌చారి, ధర్మకర్తలు మాస మంజుల భా స్కర్, అండేకార్ హరిప్రసాద్, రాచమళ్ల కార్తిక్, కంకణాల రాజు రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా సీతారాముల కళ్యాణం

నాగార్జునసాగర్, మార్చి 30 (మనం న్యూస్)ః నాగార్జునసాగర్ పైలాన్ కాలనీ శ్రీ కోదండ రామాలయం నందు సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించడం జరిగింది. సీతారాముల కల్యాణానికి ముఖ్యఅతిథిగా వచ్చి పాల్గొన్న నందికొండ మున్సిపాలిటీ చైర్పర్సన్ కర్ణ అనుష శరత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున నాగార్జున సాగర్ పైలాన్ కాలనీ ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు.

యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీరామనవమి వేడుకలు

తిరుమలగిరి మార్చి 30 మనం న్యూస్ః మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యాదవ సంఘం ఆధ్వర్యంలో సీతారామచంద్ర నవరోత్సవాలు గురువారం ఘనంగా కళ్యాణ వే డుకలను నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గోని స్వామివారి కళ్యాణాన్ని వేద మంత్రాల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆ సంఘం నాయకులతో పాటు మార్కెట్ చైర్ పర్సన్ కొమ్మినేని స్రవంతిసతీష్‌కూమార్, బాజాపా నాయకులు కడియం రామచంద్రయ్య, దీన్‌దయాళ్ మూలవెంకట్‌రెడ్డి, సోమయ్య, కౌన్సిలర్‌లు నరేష్, హనుమంతు తదితరులు పాల్గోన్నారు.